ప్రేమకు దృష్టిలేదు

✱ 'మీ వ్యక్తిత్వం వడతా నన్నాకర్షించాయి. నిజం సుభాషిణీ హృదయపూర్వకంగా చెబుతున్నాను. యిన్నిరోజులుగా నేను అన్వేషిస్తున్నది మీలాటి మీకోసం! వారాలేకాదు సంవత్సరాలు అయినా మీకోసం విరీక్షిస్తుంటాను.'

రమణమూర్తి లైబ్రేరియన్‌గా ఆ బ్రాంచి లైబ్రరీలో సంవత్సరంనుండీ వర్క్ చేస్తున్నాడు.

చేరిన నాల్గోరోజునుండీ సుభాషిణీ బుక్స్‌కోసం వస్తున్నది. సాహిత్యంపై చర్చలు వాళ్ళ పరిచయాన్ని వృద్ధిచేశాయి. క్రమేణా అతనిలోని ఆ భావం రూపు దిద్దుకుంటూ ఓ పరిపూర్ణత సంతరించుకుంది.

మొదటిసారిగా వాళ్ళ మధ్య వ్యక్తిగత ప్రస్తావన వచ్చింది అప్పుడే.

తన మాటలు ఆవిడలో ప్రభావాన్ని సృష్టించగలవు ?

ఆమ గహం బదులు

ఆగ్రహం

వెల్వడితే ?

చాలా కాలంగా—

అతను నలిగిపోయాడు.

అతనిలో పెరుగుతూన్న ఆశ దుగ్ధ కోరిక అర్థి అతన్ని ప్రశాంతంగా ఉండనివ్వలేదు.

ఆవిడ చూపులలోని ప్రసన్నత—పుస్తకాలు యిచ్చి పుచ్చుకునే లౌకికపరిధిని దాటిన ఓ ప్రత్యేక భావన—బహుశా అతని వూహే కావొచ్చు! అతనికి కొండంత బలాన్నిస్తూ పురిగొల్పింది.

నిన్నో రాత్రులూ పగళ్లూ అతని మానసిక క్షోభని మనస్సులో దాచుకున్నాడు.

ఇంతింత నింతెంతగానో పెరిగి పెరిగి అతని ధారణశక్తికి మించిపోగా వెలిగ్రక్కేశాడు.

మనస్సు తేలికపడింది. తన గోడు విన్పించగలిగాడు— అన్న తృప్తివి ఆవిడ విశితమైన చూపులు తినేశాయి.

గుండె దడదడలాడింది. అపార్థం చేసుకుని కోప్పడతుందా ? అదే జరిగితే తనేం చేయాలి? పేరు చెడిపోతుందేమో.

'ఇవ్వండీ—వెళ్ళాలి.'

అన్నది సుభాషిణి

ధైర్యం పుంజకుంటున్నదతనిలో.

యాంత్రికంగా ఏవేవో వనలలు యిచ్చేస్తున్నాడు. చివరకు రిజిష్టరూ యిచ్చేశాడు.

ఆవిడ కిసుక్కున నవ్వి దాన్ని ఆపుకో ప్రయత్నించాకగానీ తను చేస్తున్నది తెలియలేదతనికి.

ఆవిడ అడిగిన వనల ఏదో జ్ఞాపకం తెచ్చుకుని అతికష్టంపై దాన్ని తీసి అందించాడు.

* * *

మనిషి ప్రాథమిక ప్రధాన అవసరాలయిన తిండి ప్రేమ — మూర్తి విషయంలోనూ విజమయ్యాయి.

సుభాషిణి తనను అనుగ్రహించగలదన్న నమ్మకం అతనిలో ఓ అవసరాన్ని తీర్చగలనంది.

ఇంతకాలంగా అతను చేస్తున్న టెంపరరీ పోస్ట్‌ని పర్మినెంట్ చేసేందుకు ఇంటర్వ్యూ కండక్ట్ చేయబోతున్నారని తెలిపింది.

అదే పోస్ట్‌కి చాలామంది బలమైన సిఫార్సులతో యమ్. యల్. ఏ. ఛేర్‌మన్‌ని చుట్టుముట్టేసి వత్తిడి తెస్తున్నారనీ తెలిపి దిగులు పుట్టుకొచ్చింది.

యిది పోతే తనకు భుక్తి ? కుటుంబ పోషణ ?

దాన్ని నిలుపుకునేందుకు తన [illegible] వత్తిడి తెగల నాయకులు తనకెవరున్నారు ?

ఏవరి సిఫార్సూ లేని తను నిగిరిపోవాల్సిందేనా ?

ఒకర్నిగాదు యిద్దర్నిగాదు చాలామందిని అడిగాడు! మార్గం చూపించమని.

చివరికో సహృదయుడు ఉదేశించాడు!

ఛేర్‌మన్‌గారికి పదని తర్వాత అంత ముఖ్యమైన వ్యక్తి అతని కొడుకు మౌళి రెడ్డి. అతనికి తండ్రికన్నా ప్రీతిపాత్రమైన

వ్యక్తి సుదర్శనం

ఆ పేరు వినపడగానే—

జీర్ణించుకుపోయిన అహం, దర్పం, స్టయిల్ విడుటి వ్యక్తంటే నిర్లక్ష్యం తన మాటే సాగాలన్న మంకు పట్టుదల—గల ఓ యువతి రూపు తళుక్కుమన్నది.

చందాదారుడికి ఒక్క పుస్తకం మాత్రమే అన్న రూల్ ని, తన డ్యూటీని కాలదన్ని మౌళిరెడ్డి ద్వారా విన్ని కానాలంటే అన్ని యిచ్చేపెయ్ అన్న ఫర్మానా తెప్పించుకున్న సునంద దృష్టిలో తను ఓ అసమర్థుడు ఓడిపోయిన వ్యక్తి, సేవకుడు, ఒకచో విరోధి.

వచ్చిన ప్రతిసారీ తన విజయాన్ని గుర్తుచేస్తూ, సెక్రటరీని మించిన అధారిటీ చెలాయిస్తూన్న సునందని తను అడగటమా ?

అడిగినా సహృదయంతో అన్నీ మరచి సహాయం చేయగలదా ? ఆవిడని మంచి చేసుకోవటం ఎలా ?

* * *

తల్లిదండ్రులు — సుదర్శనంతో తన పెళ్లిని గురించి చర్చించుకోవటం చాటుగా విన్నది సుభాషిణి.

వాళ్ళ సంభాషణ ఆవిడకప్రియంగా తోచింది.

సుదర్శనం అన్న పేరు బడులు మరో పేరు

ప్రేమకు దృష్టిలేదు

(?) ఉంటే బాగుణ్ణనిపించింది. వాళ్ళ ప్రయత్నాలు విజయవంతమయితే? తన జీవితం నిరర్థకమేనా? ఏలా తప్పించుకోవాలి? అందుకు దారేది? వాళ్ల ప్రయత్నాలను విరమింపజేసేదెలా?

ఏం విందుకు?

అన్న ప్రశ్న ఆమె హృదయాంతరాళంలో మూగగా ప్రతిధ్వనిస్తూంటే

మూర్తిని ప్రేమిస్తున్నది గనుక

అన్న సమాధానం చెప్పుకుంది.

మొన్నటి అతని మాటల ప్రాతిపదికపై మాత్రమే ఈ నిర్ణయానికి కొచ్చానా?

అన్న మరో ప్రశ్నకి

కాదు రోజులు తరబడి తను అతన్ని పరిశీలిస్తున్నది అన్న జవాబూ.

తన వ్యక్తిత్వాన్ని మెచ్చి గౌరవించి జీవితాన్ని పంచుకుందాం అంటున్న వ్యక్తికి గాక అందం సంపద బంధుత్వాలను గీటురాయిగా పెళ్ళాడతానన్న వ్యక్తికి తన నర్పించుకో గలదా?

ఆరాత్రి వాళ్ళమ్మ అన్నది,

'భూషణమన్నయ్య అబ్బాయి సుదర్శనం పేపం చాలా మంచి వాడమ్మాయ్. నీకు నచ్చాడా?'

నాకెందుకు నచ్చటం?

'పిచ్చితలి! నువ్వతనికి ఆ యింటిల్లిపాదికీ నచ్చావంట. వియ్యమందుతామంటున్నారు'

అయ్య బాబోయ్ తను మౌనంగా ఉంటే మెడకి కట్టేసేట్టే ఉన్నారు. మూర్తితో సంప్రదించాలి.

'నేను చదువుకుంటానమ్మా యిప్పుడే పెళ్ళి వద్దు'

ఆ తల్లి మాత్రం తన ప్రయత్నం మానలేదు. ఏదో వో సందర్భంలో సుదర్శనం గుణగణాలను గూర్చి ఆ కుటుంబ హోదా గురించి వాళ్ళ ఐశ్వర్యం గురించీ చెబుతూనే ఉంది.

క్లిష్ట సమస్యకి గురయింది సుభాషిణి.

మూర్తిని గురించి తల్లితో చెబితే?

లేక మూర్తితో మాట్లాడేస్తే?

ఏమో అతనిలోని నిరీక్షణ స్వచ్ఛమయిందేనని పూర్తిగా తేలందే తను బయటపడితే ఆ తర్వాత చులకనవదా?

ఇది జీవితం.

త్వరపడితే భవిష్యత్ అందించే ఫలితాన్ని స్వీకరించాలి. అది ఆనందం కానీ దుఃఖమూ కానీ అవకాశమున్నప్పుడు కోరి జీవితాన్ని కష్టభూయిష్టం చేయగల నిర్ణయాన్నెందుకు తీసుకోవాలి?

* * *

రిహార్సల్ చేసుకుంటున్నాడు మూర్తి మౌనంగా.

కేటలాగ్ చూస్తున్నది సునంద.

ఆవిడకి మంచి నవలలు కావాలి.

అతని కావిడ సహాయం కావాలి.

ఆవిడ మనస్సుని ఆహ్లాద పరచగల పని చేయాలితను. అభిమానం సంపాదించాలి. సాధ్యమా?

యింతకాలంగా కరాలు మిరియాలు నూరుకున్న తాము మంచి మిత్రులు కావటం ఏలా?

ఆవిడ నమ్మగలదా? మనస్సు మార్చుకోగలదా? ప్రియుడి ద్వారా అతని తండ్రికి రికమెండ్ చేయించే బాధ్యత తీసుకోగలదా?

అడిగిన రెండుగాక మరో రెండు కలిపి నాలుగు నవలలందించాడు మూర్తి.

'నేనుగా రెండు అడిగిన రోజున నీల్లేదన్నావ్, ఈరోజు అడక్కుండానే మరో రెండదనంగా యిస్తున్నావ్! వోటమికి పరిహారమా?'



'దాన్ని వోటమి అనిపిస్తే — అది ఏ వాడో జరిగిపోయింది. యీనాడు జరిగింది పరిహారం చెల్లింపుకాదు. కానుక సమర్పణ.'

'ఆఁ! విందుకు?'

'వేలకొలది శ్రామికుల అవిరామ కృషి మూలకంగా నిర్మితమయిన భగ్న ప్రేమ చిహ్నం తాజ్‌మహల్ కోట్లాది మానవులచే ఆరాధింపబడుతూన్నది. అది వివ్వరికీ స్వంతం కాదు. ఆ సౌందర్యంచే ప్రభావితం కాబడిన ఏ ఒక్కరూ తిరిగి ఏమీ చెల్లించలేరు.

సునందా నాది కవితావేశం. కృత్రిమ నాగరికతా నిబంధనలను లెక్క చేయొద్దంటున్నది. కాలి గోటి నుండి తల వెంట్రుక వరకు మొత్తం నీలో నిక్షిప్తమై ప్రస్ఫుటమవుతూన్న స్త్రీత్వం సౌందర్యం నాకు తెలిసినంతవరకు వివ్వరిలోనూ లేదు. అది ఇతరులకు లభించని వరం. నాది ముఖ స్తుతి కాదు పరిశీలనా దృష్టి. ఇంత శరీరాన్ని మోస్తున్న ఈ పల్చని పాదాలు కదిలే తీరు, ఆరోగ్యంగా ఉన్నజాతి గుర్రం పృష్ఠ భాగాన్ని గుర్తుకు తెచ్చే నీ అవయిన సౌష్టవం నవ్వుకే అందం తేగల నీ అరిగిన పన్ను ప్రత్యేకత తెలిపే క్రింది పెదవి స్వరంలోని గరగర చిరునాసికలోని గోము, అల్లిబిల్లిగా తిరగాడే చిన్న చిన్న కళ్ళు, ఆ చీరకట్టులో నడుస్తుంటే చూపరుల దృష్టిని ఆకట్టేస్తున్న... ।

అందానికి మరోపేరు సునంద తాజ్‌మహల్‌తో పోటీ చేయగల సునందని నేను ఆరాధిస్తున్నాను నా ఈ చిరుకానుక సమర్పించుకుంటున్నాను.'

సిగ్గుతోను—అవును నునుసిగ్గుతో మెలికలు తిరిగిపోయింది సునంద! పైకి విగిరి వెళ్ళి వెళ్ళి తాజ్‌మహల్ ముందు సగర్వంగా నిలుచుని!! ఏమంటావ్? అన్నట్టు డీకొని,

యింతవరకూ రోడ్‌సైడ్ రోమియోస్ ఆవిడ వక్షోజాలను ముఖారవిందాన్ని మాత్రమే పొగిడారు.

తన దేహంలో ఏవయితే అందవిహీనంగా ఉటూ వచ్చాయో తనలో ఆవేదనను రగిల్చాయో చివరకు మౌళిచే గూడా విగతాళికి గురికాబడ్డాయో వాటి అందాన్ని గుర్తించి వివరించి ఒప్పించగలిన ఈ మూర్తి నిజంగా ప్రతిభావంతుడు ఏమయినా తన అసంతృప్తిని పోగొట్టి వోదార్చాడు నూతన విశ్వాసాన్ని జనింపజేశాడు:

'కేవలం వో లైబ్రేరియన్‌గా మాత్రమే చూస్తూ నా అభిమాన ప్రదర్శనలో నీ వ్యక్తిత్వాన్ని దెబ్బతీశాను. అందుకు చింతిస్తున్నాను మూర్తీ'

తన లోటు తీరినందు కావిడ—
తన పథకం పారినందు కాతను—
సంతోషంతో తలమున్కలవుతూ—
పరిసరాలనే మరచారు.

గదిలో కడుగెట్టబోయిన సుభాషిణి ఆగిపోయింది.

యింటివద్ద తల్లిదండ్రులు తన ముందుంచిన సమస్య తనకోసం ఘర్షణగా పరిణమించగా దానికో పరిష్కారం లభిస్తుందేమోనన్న ఆశతో ఆతృతగా వచ్చింది.

వచ్చాక వారి సంభాషణ విన్నాక ఆ తర్వాత వారి నవ్వుల శబ్దం తన హృదయాన్ని నమ్మాన్ని; ఆశలనూ నుజ్జు నుజ్జుగా కర్కశంగా నలిపేస్తుంటే—

చెవక్కు తిరిగింది!

ఉద్యోగ గొడవల్లో మునిగిన మూర్తికి తీరిక చిక్కనూలేదు. సుభాషిణి అతనికంటపడనూ లేదు.

తనని పర్మినెంట్‌చేస్తూ యిష్యూ చేసిన ఆర్డర్ చేతికొచ్చాక అతని ఆనందానికి అవదుల్లేని సమయాన పంచుకునేందుకు సుభాషిణి కావాలన్న కోరిక అధికమై—

ఆవిడ రానందున ఆవిడకొరకై వెదకి—

యింటి పరిసరాల్లో తిరిగాడు. కన్పించలేదు!

బుక్స్‌కొరకు రావటమూ లేదు!

కల్పుకునేదెలా? విందువలన రావటం లేదు?

మనస్సులో కల కలం ప్రారంభమైంది. ఆందోళన అధికమయింది. ఆలోచిస్తున్నాడు అందటంలేదు. కారణం బోధపడలేదు.

చివరికోనాడు తటస్థపడింది!

అన్నిరోజుల వియోగాన్ని తీర్చుకోవా

గృహాణులకు
వరప్రసాదము
శ్రీతి ప్రెస్ షూట్
శ్రీతి
Manufactured and marketed by.
P. KESAVAN & COMPANY
P.O.No. 1129 T.D. Road, Ernakulam, Cochin-11

ప్రాచీన వైద్య పద్ధతులు

కీళ్ల మోకాళ్ళ నొప్పులను హరించేవి

1. వెల్లుల్లిపాయలను మెత్తని ముద్దగా నూరి పట్టువేస్తూంటే—కీళ్ళ నొప్పులు — మోకాళ్ళ నొప్పులు హరిస్తాయి. చలికాలంలో రోజూ వీనిని మితంగా తింటూంటే కీళ్ళనొప్పులు తగ్గుతాయి.
2. వడకట్టిన పెరుగులో సున్నం కలిపి పట్టువేస్తే, కీళ్ళ నొప్పులు, మోకాళ్ళ నొప్పులు నివృత్తిస్తాయి.
3. ప్రత్తి ఆకులను ముద్దగా దంచి—ఆముదంతో ఉడికించి—నొప్పులు గల చోట పట్టువేసి కట్టుకడితే మోకాళ్ల నొప్పులు సయమవుతాయి.
4. పెద్దపల్లేరు ఆకుల రసాన్ని రెండు వంతులు—నువ్వుల నూనె ఒక వంతు కలిపి—ఆ తైలాన్ని పక్వమయినంత వరకూ మరగ కాచి—ఆ తైలాన్ని పూటకు తులం చొప్పున, రోజూ ఉదయం సాయంత్రం, పానం చేస్తూ పైన నొప్పులుగలచోట ఆ తైలంతో మర్దన చేస్తూఉంటే కీళ్ళ నొప్పులు హరిస్తాయి.
5. తగిరినచెట్టు ఆకులను మెత్తని ముద్ద అగునట్లు నూరి ఆముదంలో వేసి వెచ్చచేసి—దానితో కాపడం పెట్టి—ఆ ముద్దను వేసి కట్టుకడితే కీళ్ళ నొప్పులు తగ్గుతాయి.
6. ఒక వంతు మహిపాక్షి, రెండు వంతులు పాత బెల్లం కలిపి మెత్తగా నూరి—గోళీకాయంతేసి మాత్రలు చేసి పూట కొక మాత్ర చొప్పున సుమారు పాతిక దినములు ఉదయం, సాయంత్రం మాత్రను నేతిలో ముంచి తిన్నట్లయితే కీళ్ళ నొప్పులు నివృత్తిస్తాయి.
7. నేలతాడి, వోమము, పిప్పళ్ళు ఒక్కొక్క తులం చొప్పున—పిల్లి తేగలు— సొంఠి—పెన్నేరు యివి రెండేసి తులాల చొప్పున మెత్తగా నూరి పదిహేను తులాల పాత బెల్లంలో కలిపి నూరి సుమారు గోళీకాయంతేసి మాత్రలు చేసి—పదిహేను యిరవై దినాలపాటు రోజూ ఉదయం, సాయంత్రం ఒక్కొక్క మాత్ర చొప్పున తింటూంటే కీళ్ళ నొప్పులు తగ్గుతాయి.

పేకరణ : ఆకుండి నారాయణమూర్తి

ప్రేమకు దృష్టిలేదు

లప్ప కోరిక—

ఏమేమో మాట్లాడాలప్ప ఆతృత ఆవేగం—

ఒక్కదుటున ప్రవాహంలా వెల్వడబోతూన్న ప్రశ్నలను మాటల్నీ ఆపుకుంటూ, క్రమబద్ధం చేస్తూ—

'భయపడ్డాను. విచారించాను. బాధపడ్డాను మీరు కన్పించకపోతే ఆ రోజంతా నాకు తోచదు. ప్రశాంతంగా నిద్రపోలేను.'

'నేను కన్పించనంత మాత్రాన ఏం మునిగిపోతుంది! నన్ను మించిన అందగత్తెలున్నారుగా?'

'నేను అందం కోసం ఆరాటపడ్లేదు వ్యక్తిత్వం కోసం — నాలో కరిగిపోతూ తనలో కలుపుకుంటూ.'

'మరి సునందనేం చేస్తారు? సునంద సుభాషిణీ వ్యే...అమాయకుల్ని చేసి నమ్మించి ద్రోహం చేసేందుకు మేం చేపిన నేర మేంటి? మాతో యింత ధైర్యంగా కాపాయిగా ఆడుకునేందుకు మీకు మనస్సెలా వొప్పింది? నువ్వు మనిషివా!'

'సుభాషిణిగారూ ఆగండి అలా చూడకండి మాట్లాడకండి నాకు భయం వేస్తున్నది. ఈ రూపంతో మిమ్మల్ని భరించలేను. ఏదో జరిగింది అపార్థం చేసుకున్నారు'.

'కాదు అర్థం చేసుకున్నాను; ఆనాడు కవితావేశంతో సునందని నీవు పొగడటం అవిడగారి మెచ్చుకోలు మరల ప్రదర్శించండి అజ్ఞానులు సైతం యదార్థం చెబుతారు.'

'అదా! ఆ సంఘటనా? అవును పొడిడాను అయితే అవిడపై ప్రేమతో నూ కాంక్షలోనూ గాదు. ఒకానొక ప్రేక్షకుడి దృష్టితో. అదీ చాలా కృత్రిమంగా. విందుకో తెలుసా నా ఉద్యోగాన్ని పర్మినెంటు చేసుకునేందుకు! మొన్నటి వరకూ యిది టెంపరరీ అలాట్‌మెంట్ — నా అప్పాయింట్‌మెంటూ ఆ షరతుపైనే జరిగింది. ఆ తర్వాత దీన్ని పర్మినెంటు చేస్తూ గవర్నమెంట్ జీ. వో. జారీ చేసింది. ఆ కారణంగా ఇంటర్‌వ్యూ పెట్టి మరల సెలెక్ట్ చేసుకోవాలన్నది నిబంధన. దీనికై చాలా మంది బలమైన సిఫార్సులతో ఛేర్‌మన్‌గారిని చుట్టుముట్టేశారు. నాకెవరూ లేరు అనామకుణ్ణి. అయితే సునందకో ప్రియుడున్నాడు అతనికో నాన్నున్నాడు. అతని చేతిలో ఈ పనరూ ఉంది. అని నాకు అనుకూలం కావాలంటే వన్నుఖగురించి తిరుగ లేని విధంగా ఛేర్‌మన్ గారికి చెప్పగలవారు కావాలి. అందుకే సునంద ఏ ఏ అవయవాలు తన అందాన్ని క్షీణింపజేస్తున్నాయని చింతిస్తున్నదో వాటిలో కొత్త అందాలను చూపాను, ఆమె అభిమానం తద్వారా ఈ ఉద్యోగం సంపాయించుకో గలిగాను'

ఆర్డర్ చూపించాడు.

అది చదువుకుంటూ — చదివాకా

ఏడ్చేసింది సుభాషిణి!

ఒక్క పెట్టున దుఃఖమంతా కట్టలు త్రెంచుకుని పొంగి పొరలింది.

అర్థం కాలేదు మూర్తికి.

ఆనందించాల్సిన తరుణంలో ఏడ్వటమెందుకు?

'ఏమండి? ఏడుస్తున్నారు! నాకూ చెప్పరూ?'

'ఆ సంఘటన మీకు ఉద్యోగాన్నిప్పించటమే కాదు మూర్తిగారూ — మన జీవితాలనూ వేరు చేసింది.

సుదర్శనంగారితో నా వివాహాన్ని తిరుగులేని విధంగా నిర్ణయించేసింది!'

అప్పుడు.....